క్లుప్తంగా

'ఆడుదాం-ఆంధ్ర' క్రీడాపరికరాల అందజేత


క్రీడా పరికరాలు అందజేస్తున్న ఎంపీపీ హైమావతి

గంట్యాడ: 'ఆడుదాం-ఆంధ్ర' క్రీడా టోర్నమెంట్ నిర్వహణకు అవసరమైన క్రీడాపరికరాలను మండలంలోని డి.కె.పర్తి సచివాలయ కార్యదర్శికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పీరుబండి హైమావతి గురువారం అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ప్రభుత్వం 'ఆడుదాం- ఆంధ్ర' కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని చెప్పారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి ఒక్కరూ క్రీడల పోటీల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వై.భవాని తదితరులు పాల్గొన్నారు.

బ్యాగులు, నోట్ పుస్తకాల పంపిణీ


విద్యార్థులకు బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న నాయకులు

బొండపల్లి: మండలంలోని గొల్లుపాలెం ప్రాథమిక పాఠశాలలో 120 మంది విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన సత్యవతి తన భర్త రామసత్యం జ్ఞాపకార్థం బ్యాగులు, నోట్ పుస్తకాలు, పెన్నులు సమకూర్చారు. గురువారం వాటిని విద్యార్థులకు సర్పంచ్ పోతల రమణమ్మ , వైఎస్సార్‌సీపీ నాయకులు పోతల కన్నంనాయుడు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ పల్లి రాము నాయుడు, ఉపాధ్యాయు లు వై.వి.రమణ, తదితరులు పాల్గొన్నారు.

శివస్వాముల తిరువీధి మహోత్సవం


భజనలు చేస్తూ తిరువీధి ఉత్సవం నిర్వహిస్తున్న శివస్వాములు

చీపురుపల్లి: నియోజకవర్గంలోని చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, గుర్ల మండలాలకు చెందిన శివస్వాములు చీపురు పల్లి పట్టణంలో గురువారం రాత్రి తిరువీధి మహోత్సవం నిర్వహించారు. చీపురుపల్లికి చెందిన గురుస్వామి వైసీహెచ్.అప్పలనాయుడు నేతృత్వంలో పట్టణంలోని ఆంజనేయపురం నుంచి ప్రారంభమైన తిరువీధి మెయిన్‌రోడ్, మూడు రోడ్ల జంక్షన్, గాంధీబొమ్మ జంక్షన్, లావేరురోడ్ తదితర ప్రాంతాల్లో సాగింది. వసతిగృహ సంక్షేమాధికారి మంగళగిరి శ్రీనివాసరావు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి బోరు ప్రారంభం


హ్యాండ్ బోరును ప్రారంభిస్తున్న ఎంపీటీసీ అప్పలనాయుడు

బొండపల్లి: మండలంలోని అంబటివలస గ్రామంలో ఏర్పాటు చేసిన హ్యాండ్ బోరును స్థానిక ఎంపీటీసీ తాళ్లపూడి అప్పలనాయుడు గురువారం ప్రారంభించారు. చేతి బోరు ఏర్పాటుకు ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య రూ.1.35 లక్షలు మంజూరు చేయించారని ఆయన చెప్పారు. వైఎస్సార్‌సీపీ నాయకులు రౌతు చిన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి


అవగాహన కల్పిస్తున్న కౌన్సిలర్ పూర్ణిమ

గజపతినగరం: కౌమారంలో బాలికలు తప్పనిసరిగా ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని గజపతినగరం ఏరియా ఆస్పత్రి కౌన్సిలర్ ఎం.పూర్ణిమ సూచించారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమం శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు కౌమారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. కౌమార బాలికలు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. దిశయాప్, గుడ్ టచ్,బ్యాడ్‌టచ్‌లపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ ప్రకాశరావుపట్నాయక్, ఎన్ఎస్ఎస్ పీఓ ఎస్.వి.సన్యాసిరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అన్నదాతకు అండగా ప్రభుత్వం

- జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు
- తుఫాన్‌తో దెబ్బతిన్న పంటల పరిశీలన
- పంట నష్టంపై సమగ్ర నివేదికకు అధికారులకు ఆదేశం


పేరిపి గ్రామ సమీపంలో దెబ్బతిన్న వరి పంటను పరిశీలిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు


గుర్లలో తడిచిన వరి పనలను పరిశీలిస్తున్న జెడ్పీ చైర్మన్

చీపురుపల్లి/ గుర్ల/ చీపురుపల్లిరూరల్(గరివిడి): మిచాంగ్ తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు చెప్పారు. చీపురుపల్లి మండలంలోని పేరిపి ,గుర్లలో, గరివిడి మండలంలోని శివరాం గ్రామంలో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరి, మొక్కజొన్న పంటలను ఆయన గురువారం పరిశీలించారు. అలాగే రైతుభరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లకు పంపించేందుకు రైతులకు ట్రక్ షీట్లు అందజేశా రు. పంట నష్టం నివేదికలు తయారు చేయడంపై వ్యవసాయ అధికారులకు పలు సూచనలు చేశారు. పంటల నష్టంపై నివేదికను మండలాల వారీగా త్వరితగతిన సిద్ధం చేయాలన్నారు. రంగు మారిన పంట, కోతలు పూర్తయి పొలాల్లో ఉండి తడిచిన పంట, కోతలు కాకుండా పంట పొలాల్లో ఉండి నీట మునిగిన పంటలకు సంబంధించి సమగ్ర నివేదిక తయారు చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా వాస్తవ నష్టాలను నివేదికలో పొందుపరచాలన్నారు. నష్ట నివేదికలు సిద్ధమైన వెంటనే కలెక్టర్‌తో చర్చించనున్నట్టు చెప్పారు. నష్టపోయిన ప్రతీ రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని రైతులకు భరోసా ఇచ్చారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ను త్వరగా ప్రారంభించాలని, తేమశాతంతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలుచేయాలని అధికారులకు సూచించారు.

త్వరితగతిన ట్రక్‌షీట్లు

ఇదిలా ఉండగా రైతుభరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్న సమయంలో ట్రక్‌షీట్లు జనరేట్ చేయడంలో కాస్త జాప్యం జరుగుతోందని పేరిపి గ్రామ సర్పంచ్ కోరాడ భాగ్యరాజ్ జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో అక్కడి నుంచి ఆయన పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ట్రక్‌షీట్లు జనరేట్ చేయడంలో ఎలాంటి జాప్యం చేయరాదని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలన్నారు. అనంతరం పేరిపి గ్రామంలో రైతుభరోసా కేంద్రాల ద్వారా కొను గోలు చేసి మిల్లర్లుకు పంపిస్తున్న ధాన్యం లారీల వద్ద పలువురు రైతులకు ట్రక్ షీట్లు అందజేశారు. జిల్లా వ్యవసాయాధికారి


శివరాంలో రైతులు,అధికారులతో మాట్లాడుతున్న చైర్మన్

కె.టి.రామారావు, చీపురుపల్లి, గుర్ల తహసీల్దార్లు ఎం.సురేష్, పద్మావతి, చీపురుపల్లి ఏఓ సీహెచ్ రఘునాథ్, గుర్ల జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, ఆయా మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులు సూర్యనారాయణరాజు, పొట్నూరు సన్యాసినాయుడు, ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, కరిమజ్జి శ్రీనివాసరావు, కోరాడ నారాయణరావు, మీసాల విశ్వేశ్వరరావు, గవిడి శ్రీదర్, గవిడి దాలినాయుడు,మీసాల విశ్వేశ్వరరావు, కొణిశ కృష్ణంనాయుడు, గుడివాడ శ్రీరాములనాయుడు తదితరులు చైర్మన్ వెంట ఉన్నారు.

ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తాం

- క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయాలి
- అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య


కొండతామరపల్లిలో తడిసిన వరి పనలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

గంట్యాడ: రైతుల నుంచి ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేస్తామని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మిచాంగ్ తుఫాన్ వల్ల జరిగిన పంట నష్టంపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో గురువారం సమీక్ష నిర్వహించారు. మండలంలో పంటల నష్టంపై వ్యవసాయ అధికారి(ఏఓ) శ్యామ్ కుమార్‌ను ఎమ్మెల్యే ఆరా తీశారు. ఏఓ స్పందిస్తూ 5 వేల ఎకరాల్లో వరిపంట నీటమునిగిందని ప్రాథమికంగా అంచనా వేసినట్టు చెప్పారు. కొన్ని గ్రామాల్లో కోసిన పంట, మరి కొన్ని చోట్ల కుప్పలుగా ఉన్న పంటనీట మునిగిందని వివరించారు. ఇప్పటికే నూర్పులు చేసి న రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. రంగుమారిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు తెలియజేయాలని చెప్పారు. రైతులకు మిల్లుల యాజమానులు గోనె సంచులు అందించేలా చూడాలని తహసీల్దార్ నీలకంఠేశ్వరరెడ్డికి సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యంసేకరణ చేయాలని, ధాన్యం తీసుకోవడానికి ఏ మిల్లు యజమానానైనా ఇబ్బందిపెడితే వారిపై చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. పెసర, మినుముల విత్తనాల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. వ్యవసాయ సిబ్బంది వా రం రోజుల పాటు పొలాల్లో పర్యటించి పంటనష్టం అంచనా వేయాలని ఆదేశించారు. ఎంపీపీ పీరుబండి హైమావతి, జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, ఎంపీడీఓ వై.భవాని, తహసీల్దార్ పి. నీలకంటేశ్వరరెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరు బండి జైహిందకుమార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, నాయకులు నారాయణమూర్తిరాజు, కోళ కొండలరావు, సత్యారావు, శ్రీను పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు ..అండగా ఉంటాం

పంట తడిచిపోయిందని రైతులు ఎవరూ అధైర్య పడొద్దని, ప్రభుత్వ పరంగా అన్ని విధాలా అండగా ఉంటా మని ఎమ్మెల్యే అప్పలనరసయ్య తెలిపారు. తామరపల్లి, కొత్తవెలగాడ గ్రామాల్లో నీట మునిగిన పంటను గురువారం ఆయన పరిశీలించారు. ఆయన వెంట అధికారులు, నాయకులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు రూ.29 కోట్లు మంజూరు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలో తారురోడ్ల నిర్మాణం, విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు సుమారు రూ.29 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు తెలిపారు. గరివిడిలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ చీపురుపల్లి మీదుగా బాగువలస, వెదుళ్లవలస,బిల్లలవలస గ్రామాలను కలుపుతూ గర్భాం వరకు తారురోడ్డు నిర్మాణానికి రూ.8.40 కోట్లు, అలాగే గరివిడి మండలం కోనూరు నుంచి చీపురుపల్లి మండలం జి.ములగాం వరకు రోడ్డు నిర్మాణానికి రూ.7 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. అలాగే గరివిడి-విజయనగరం ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న పెట్రోల్ బంకు సమీపం నుంచి గెడ్డపువలస వరకు రోడ్డు నిర్మాణానికి రూ.3.60 కోట్లు, గెడ్డపువలస-దేవుణికణపాక గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణానికి రూ.5.60 కోట్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు.

వెదుళ్లవలసలో విద్యుత్ సబ్‌స్టేషన్

వెదుళ్లవలస గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు రూ.3.82 కోట్లు నిధులు విడుదలయ్యాయని వారు తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ ఏర్పాటుతో పరిసర గ్రామాలకు విద్యుత్ లోవోల్టేజ్ సమస్య పరిష్కారం కానుందని చెప్పారు.రోడ్ల నిర్మా ణం, సబ్‌స్టేషన్ ఏర్పాటుకు నిధుల మంజూరు చేయించిన మంత్రి బొత్స సత్యనారాయణకు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత


బాధితురాలి కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

శృంగవరపుకోట: మండలంలో వెంకటరమణపేట గ్రామానికి చెందిన గుదే రమణమ్మ బ్లడ్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి సహాయం అందేలా చూడాలని బాధితురాలి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావును ఇటీవల కోరారు. ఎమ్మె ల్యే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్‌కు సిఫార్సు చేయగా... రూ.4.50 లక్షలు మంజూరయ్యాయి. సంబంధిత చెక్కును బాధితురాలి కుటుంబానికి ఎమ్మె ల్యే శ్రీనివాసరావు ఎస్.కోటలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం అందజేశారు. వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ ఫోక్, కల్చరల్ కార్పొరేషన్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, సర్పంచ్‌లు వెంకటరావు, వెంకటరమణ, కోటి, ఎంపీటీసీ రాపర్తి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవం

మెరకముడిదాం: మండలంలోని గాదెలమర్రివలస గ్రామంలో సచివాలయ, రైతుభరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ నూతన భవనాలను జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు శుక్రవారం మధ్యాహ్నం ప్రారంభించనున్నారని ఎంపీడీఓ ఎం.రత్నం గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది హాజరు కావాలని కోరారు.

నేడు పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ

వేపాడ/ మెరకముడిదాం: పంచాయతీల పరిపాలన, ఆదాయ వనరుల సృష్టిపై వేపాడ, మెరకముడిదాం మండలాల్లోని పంచాయతీ కార్యదర్శులకు ఆయా మండల పరిషత్ కార్యాలయాలో శుక్రవారం శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపీడీఓలు కూర్మనాథ్‌పట్నాయక్, ఎంపీడీఓ ఎం.రత్నం గురువారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈశిక్షణ తరగతులకు పంచాయతీ కార్యదర్శులంతా తప్పక హాజరు కావాలని సూచించారు.

పారిశుద్ధ్యపనులు


పురిటిపెంట న్యూకాలనీలో పారిశుద్ధ్య పనులు చేయిస్తున్న ఈఓ జనార్దనరావు

గజపతినగరం: వర్షాలు కురిసిన నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు ప్రారంభించారు. గజపతి నగరం, పురిటిపెంట గ్రామ పంచాయతీల్లో గురువారం పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య కార్మికులతో మురుగునీటి కాలువల్లో పూడికలు తీయించారు. బహిరంగ ప్రదేశాల్లో వర్షాలకు పేరుకుపోయిన చెత్తను తొలగించారు.

నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటాం

- అధికారులతో సమీక్షలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు


శృంగవరపుకోట: ఎస్.కోటలో అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు


త్తవలస: చిన్నిపాలెం పంచాయతీ పరిధిలో తడిసిన వరి పనలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కడుబండి

శృంగవరపుకోట: నియోజకవర్గంలో తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటామని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు తెలిపారు. నియోజకవర్గంలోని ఎస్.కోట, వేపాడ,కొత్తవలస,ఎల్.కోట, జామి మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులతో తుపాను నష్టంపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్య టించి పంట నష్టాన్ని అంచ నా వేసి నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. నష్టపోయిన ప్రతీ రైతుకు ప్రభుత్వ నిబంధనలకు లోబడి పరిహారం అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా పంటలను పరిశీలించాలని సూచించారు. తహసీల్దా ర్‌లు, ఎంపీడీఓలు, ఏఓలు, డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు, రాష్ట్ర ఫోక్, కల్చరల్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, ఎంపీపీలు సత్యవంతుడు, గేదెల శ్రీని వాసరావు, నీలంశెట్టి గోపెమ్మ, ఏఎంసీ చైర్‌పర్సన్ మూకల కస్తూరి, జెడ్పీటీసీలు తూర్పాటి వరలక్ష్మి, గొర్లె సరయు ఎస్.కోట వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

కొత్తవలస: మండలంలోని చిన్నిపాలెం గ్రామ పంచాయతీ పరిధి జోగయ్యపాలెం, సాంబయ్యపాలెం తదితర గ్రామాల్లో వర్షాలకు దెబ్బతిన్న వరి పంటను ఎమ్మె ల్యే కడుబండి శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. చేతికందిన పంట మొత్తం నీటమునిగి పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులతో ఎమ్మె ల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. రంగుమారిని ధాన్నాన్ని కూడా గిట్టుబాటు ధర చెల్లించి ప్రభుత్వమే కొను గో లు చేస్తుందన్నారు. పంట నష్టం అంచనాలను వేగవంతం చేయాలని అక్కడే ఉన్న వ్యవసాయశాఖ సహాయ సంచాల కులు ఎల్.విజయ,ఏఓ మాధురీ శరణ్యను ఆదేశించారు. ఎంపీడీఓ వై.పద్మజ, ఎంపీపీలు ఎస్.గోపెమ్మ, డి.సత్యవంతుడు, వైస్ ఎంపీపీ కర్రి శ్రీను, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, ఎంపీటీసీ శివప్రసాద్,నాయకులు పల్లా భీష్మ, రంగుడు పవన్‌కుమార్, గేదెల మూర్తి, వెంకటరావు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

కులగణనను సద్వినియోగించుకుందాం

- రాష్ట్ర శ్రీశయన కార్పొరేషన్ చైర్మన్ దేవ్


శ్రీశయన కార్పొరేషన్ చైర్మన్ దేవ్‌ను సత్కరిస్తున్న శ్రీశయన సంఘం ప్రతినిధులు

చీపురుపల్లి: ప్రభుత్వం నిర్వహిస్తున్న కులగణన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర శ్రీశయన కార్పొరేషన్ చైర్మన్ డి.పి.దేవ్ సూచించారు. గురువారం చీపురుపల్లిలోని శెగిడివీధిలోని రామమందిరం వద్ద శ్రీశయన కులస్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలు కుల గణన నిర్వహించలేదని, దీంతో చాలా సామాజిక వర్గాలు పథకాలకు దూరమయ్యాయని చెప్పారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కులగణన చేయిస్తు న్నా రని, కులగణనకు వలంటీర్లు, అధికారులు వచ్చినప్పుడు చాలా జాగ్రత్తలు పాటించాలని శ్రీశయన కులస్థులకు సూచించారు. సాధారణంగా చాలా మంది బెవ ర, శెగిడి అని చెబుతుంటారని, అలా చెప్పొద్దని, శ్రీశయన అని మాత్రమే చెప్పాలని స్పష్టం చేశారు. అప్పుడే ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమాన్ని పొందగలమని చెప్పారు. బెవర, శెగిడి అనే వేర్వేరు పేర్లు చెబుతుండడంతో ఐక్యత కోల్పోతున్నామని, అందుకే శ్రీశయన అని మాత్రమే చెప్పాలన్నారు. అనంతరం ఆయన్ని స్థానిక శ్రీశయన సంఘం ప్రతినిధులు సత్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కోల బలరాం, చీపురుపల్లి పట్టణ అధ్యక్షుడు బుంగ కనకేశ్వరరావు, కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'

వేపాడ: మండలంలో నిర్వహించనున్న 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' షెడ్యూల్‌ను ఎంపీడీఓ కూర్మనాథ్ పట్నాయక్ గురువారం ప్రకటించారు. ఈ నెల 8 నుంచి 22వ తేదీ వరకు మండలంలోని 29 పంచాయతీల్లో ఈయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రత్యేక వాహనంలో అమర్చిన డిజిటల్ స్క్రీన్‌పై కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించనున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం వేపాడ, వల్లంపూడి గ్రామాల్లో ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

ఆంక్షలు లేకుండా ధాన్యం కొనుగోలుకు చర్యలు


బొండపల్లి: కొండకిండాంలో రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రసాదరావు, ఏఓ మల్లికార్జునరావు


బొండపల్లి: రయింద్రాంలో తడిసిన వరి పంటను సంరక్షించుకునే విధానాలపై అవగాహన కల్పిస్తున్న వీఏఏ


కొత్తవలస: గనిశెట్టిపాలెంలో వరిపనలను రిక్షాలపై వేసి ఒడ్డుకు చేర్చే ప్రయత్నంలో రైతులు

బొండపల్లి: వర్షాలకు తడిసి రంగుమారిన ధాన్యాన్ని ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతుల నుంచి కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తహసీల్దార్ డి.జి.ఎం. ఎన్.ప్రసాదరావు, ఏఓ పి.వి.మల్లికార్జునరావు తెలిపారు. మండలంలోని కొండకిండాంతో పాటు పలు గ్రామాల్లో తుఫాన్‌కు దెబ్బతిన్న వరితో పాటు ఇతర పంటలను గురువారం వారు పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మండలంలో 270 ఎకరాల్లో వరికుప్పలు నీటి మునగడంతో పాటు,70 ఎకరాల్లో కోసిన పంట, మరో20 ఎకరాల్లో కోయకుండా ఉన్న పంట నీట మునిగినట్లు ఉన్నతాధికారులకు నివేదిక పంపించామని తెలిపారు. ఏఈఓ సంతోష్ కుమార్, కొండకిండాం వైఎస్సార్‌సీపీ నాయకుడు పెద్దమజ్జి గోపి అధికారుల వెంట ఉన్నారు. అలాగే తడిసిన పంటను రక్షించుకునే విధానాలపై పలుగ్రామాల్లో సచివాలయ వీఏఏలు రైతులకు అవగాహన కల్పించారు.

పంటను కాపాడుకునే పనిలో నిమగ్నం

కొత్తవలస: మండలంలోని గనిశెట్టిపాలెం,సంతపాలెం,దెందేరు, చిన్నిపాలెం,సాంబయ్యపాలెం తదితర గ్రామాల్లో వర్షాలకు నీట మునిగిన పంటను రక్షించుకునే పనిలో గురువారం రైతులు నిమగ్నమయ్యారు. పొలాల్లో నీటి మునిగిన వరి పనలను గట్లపైకి, మైదాన ప్రాంతాలకు తీసుకొచ్చి ఆరబెడుతున్నారు. కోతలు చేయిని చేను నేలమట్టమైన చోట చేనును కట్టలు కట్టి నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

అన్నివర్గాల సంక్షేమానికి కృషి


కొత్తవలస: సంతపాలెం సచివాలయం వద్ద పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు,నాయకుల

రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం కొత్తవలస మండలంలోని సంతపాలెం, గంట్యాడ మండలంలోని పెద్దమజ్జిపాలెం, దత్తిరాజేరు మండలంలోని వంగర, గజపతినగరం మండలంలోని ముచ్చర్ల, గుర్ల మండలంలోని చింతపల్లిపేటలో గురువారం నిర్వహించారు. ముందుగా సచివాలయాల వద్ద ప్రజాప్రతినిధులు సంక్షేమ పథకాల బోర్డులను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలనలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. పార్టీలకతీతంగా పథకాలు అందిస్తు న్నామ ని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నామని చెప్పారు. అనంతరం ఆ యా గ్రామాల్లో స్థానిక నాయకులు, పెద్దల సమక్షంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురువేశారు.

– కొత్తవలస/గంట్యాడ/ దత్తిరాజేరు /మెంటాడ(గజపతినగరం రూరల్)/గుర్ల


దత్తిరాజేరు: వంగరలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు


గంట్యాడ: పెద్దమజ్జిపాలెంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ హైమావతి, జెడ్పీటీసీ నరసింహమూర్తి



మెంటాడ(గజపతినగరం రూరల్): ముచ్చర్లలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ తవుడు, తదితరులు


గుర్ల: చింతపల్లిపేటలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు